క్లుప్తంగా

నేడు మంత్రి రాజా పర్యటన

కోటనందూరు: మండలంలోని ఇండుగపల్లిలో ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పర్యటిస్తారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు శనివారం తెలిపారు. గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారన్నారు. అనంతరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీమా చెక్కు అందజేత



జగ్గంపేటలో మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు

జగ్గంపేట: మండలంలోని సీతారాపురం ఆయిల్ పామ్ తోటలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కిల్లి నాగేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకంలో మంజూరైన రూ.5 లక్షల చెక్కును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాధితులకు ఆయన అందజేశారు. మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా, ఎంపీడీఓ వసంతకుమార్, పంచాయతీ కార్యదర్శి గణేష్ బాబు, వైఎస్సార్ సీపీ నేతలు మద్దిపట్ల రామకృష్ణ, సందక శ్రీను, రెడ్డి భాను, డెక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



ఏలేశ్వరం జగనన్న కాలనీలో సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

ఏలేశ్వరం: పట్టణంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు సూచించారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని శనివారం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి పేదవాడికి సొంతిళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాలతో పాటు నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అన్నసమారాధనలు

కిర్లంపూడి: దేవీనవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకుని పలు గ్రామాల్లో శనివారం అన్నసమారాధనలు నిర్వహించారు. స్థానిక ఏనుగువీధి రామాలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తొలిత వారు భక్తులు అన్నప్రసాదాన్ని వడ్డించారు. స్థానిక, పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

శంఖవరం: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మడలంలోని జి.కొత్తపల్లిలో ఆదివారం భారీ అన్నదానం నిర్వహించారు. కనకదుర్గమ్మ మండలం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు రకాల వంటకాలతో అన్నదానం చేశారు. స్థానిక, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దుర్గమ్మతల్లి సన్నిధిలో అన్నదానం

తుని రూరల్: మండలంలోని కొత్త సూరవరం శ్రమదానం రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద శనివారం భారీ అన్నదానం చేశారు. శరన్నవరాత్ర ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

బీజేపీ కూటమిని ఓడించాలి

ప్రత్తిపాడు: వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ కూటమిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు లిబరేషన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం లిబరేషన్ శ్రేణులకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బుగత బంగార్రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం, దేశ రక్షణ కోసం, భారత రాజ్యాంగ రక్షణ కోసం బీజేపీని ఓడించాలని కోరారు. పలువురు లిబరేషన్ అనుబంధ సంస్థల నేతలు ప్రసంగించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరుణించవమ్మా.. కాపాడవమ్మా..

- లలితాత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చిన దేవీచౌక్ కనకదుర్గమ్మ
- పలు చోట్ల వైభవంగా బోనాల ఊరేగింపు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

గోకవరం: దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం గోకవరంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలో కొలువైన కనకదుర్గమ్మ లలితాత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరభద్రునిగద్దెలోని కనకదుర్గమ్మ కూడా లలితాత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అయా ఆలయాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

దుర్గాదేవికి బోనాల సమర్పణ

జగ్గంపేట: మండలంలోని గుర్రంపాలెంలో శనివారం దుర్గాదేవికి మహిళలు బోనాలు సమర్పించారు. వందలాది మంది మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి పవిత్ర జలాలతో అభిషేకం చేశారు.

ప్రత్తిపాడు రూరల్: దేవీ నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రౌతుపాలెంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. పండితుడు చీకట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భవానీలు, మహిళా భక్తులు బోనాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. స్థానిక భక్తులు అమ్మవారికి సారె, చీర సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.



గోకవరంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



గోపాలపట్నంలో వారాహీదేవి అలంకరణలో నేరేళ్లమ్మ అమ్మవారు

వారాహీదేవిగా దర్శనమిచ్చిన నేరేళ్లమ్మ

తొండంగి: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నం నేరేళ్లమ్మ అమ్మవారు శనివారం వారాహీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త యడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

లలితాదేవిగా అమ్మవారు

ఏలేశ్వరం: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా స్థానిక దిబ్బలపాలెం సంతోషిమాత ఆలయంలో అమ్మవారు లలితాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

మహిషాసురమర్దినిగా అమ్మవారు

గండేపల్లి: దసరా ఉత్సవాల్లో భాగంగా తాళ్లూరులోని బాలాత్రిపుర సుందరి అమ్మవారు శనివారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పణ

రౌతులపూడి: దేవీ నవరాత్రులను పురస్కరించుకుని రౌతులపూడి సినిమా సెంటర్‌లో వేంచేసిన కనకదుర్గ అమ్మవారికి శనివారం స్థానిక సత్యదేవా కాలనీ భక్తులు సారె సమర్పించారు. పసుపు, కుంకుమ, పలురకాల పిండివంటలు, స్వీట్లు, పండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. వైఎస్సార్ సీపీ నేత పర్వత జానకీదేవి, ప్రత్తిపాడు ఏఎంసీ చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.



గుర్రంపాలెంలో దుర్గాదేవికి బోనాలు తీసుకువెళుతున్న మహిళలు



గోకవరంలో లలితా త్రిపురసుందరిగా...



గోపాలపట్నంలో వారాహీదేవిగా...



ఏలేశ్వరంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

గోకవరం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య శిబిరంలో సేవలు పొందిన వారికి మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, వెలనెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గండేపల్లి: ప్రభుత్వం ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని మల్లేపల్లిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు, రోగులకు మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, మాజీ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

తొండంగి: పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు అన్నారు. మండలంలోని కృష్ణాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, ఎంపీడీఓ పసుపులేటి సతీష్, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దూళిపూడి అంజనేయులు, సర్పంచ్ కందా శ్రీధర్ పాల్గొన్నారు.

పేదలకూ కార్పొరేట్ వైద్యసేవలు

తుని రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కేఓ మల్లవరం సర్పంచ్ డొంక సత్యవతి అన్నారు. మండలంలోని కేఓ మల్లవరంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నంరెడ్డి వీర్రాఘవులు, మాజీ సర్పంచ్ ఏకా కన్నయ్య, డొంక వెంకటబెనర్జి పాల్గొన్నారు.



రాఘవపట్నంలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న నాయకులు



మల్లేపల్లిలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



యూజే పురంలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని యూజే పురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు శివకుమార్, మురళీమోహన్ రెడ్డి, పి.సాహితి, ప్రత్యుష, శ్వేత తదితరులు 450 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు ఐసీడీఎస్ సిబ్బంది పౌష్టికాహార కిట్లను అందజేశారు.

జగ్గంపేట: స్థానిక టీచర్స్ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందుల కిట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఎంపీడీఓ వసంత కుమార్ పాల్గొన్నారు.



కృష్ణాపురంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న నాయకులు

కిర్లంపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని ముక్కొల్లు జెడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. డాక్టర్లు సుమారు 450 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, విశ్వనాథం చక్రరావు, తోట నరేంద్ర, మేడుబోయిన నాగార్జున, నక్కా సాయి, పెంటకోట నాగబాబు, అల్లు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రౌతులపూడి: రాఘవపట్నంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు చెన్నాడ సత్తిబాబు, చెన్నాడ బీమరాజు ప్రారంభించారు. డాక్టర్లు 260 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

అమర వీరుల త్యాగాలు మరువలేం



తునిలో ర్యాలీ చేస్తున్న పోలీసులు



ప్రత్తిపాడులో ర్యాలీ చేస్తున్న పోలీసులు

కిర్లంపూడి: పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. స్థానిక ఏనుగువీధి సెంటర్‌లో శనివారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు ఎమ్మెల్యే చంటిబాబు, పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎ.సుబ్బిరామిరెడ్డి, శంకర్, ప్రసాద్, స్థానిక నాయకులు పెంటకోట నాగబాబు, దోమాల గంగాధర్, వైఎస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, అల్లు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం

ప్రత్తిపాడు: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరమని ప్రత్తిపాడు సీఐ ఎం,శేఖర్‌బాబు అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొద్ది సేపు మౌనం పాటించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా గాంధీ జంక్షన్, మార్కెట్, అల్లూరి సీతారామరాజు జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ పోలీసులు మానవహారంగా ఏర్పడి అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. హెచ్‌సీలు ఎస్.సత్యనారాయణ, కె.గోవిందుబాబు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు మరువలేం

తుని: పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణ సీఐ ఎం.గీతా రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పామర్తి మహేష్, కౌన్సిలర్లు, ఎస్సై విజయబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- కొత్తపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం

గోకవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో శనివారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, సర్పంచ్ కంచుమర్తి కాటమస్వామి, పార్టీ నాయకులు తోట బాబి, పోతాబత్తుల శ్రీను, ముదిలి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

గండేపల్లి: గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని మల్లేపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్ దొమ్మ శ్రీను, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, ఎండీడీఓ రామన్ పాల్గొన్నారు.



కొత్తపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గోవకరంలో మండల సమావేశం

గోకవరం: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, రోడ్లు నిర్మించాలని, ధాన్యం కొనుకోలు కేంద్రాల వద్ద గోనె సంచులు, సరకు రవాణా చేసేందుకు జీపీఎస్ వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ రైతుల సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ఎంపీడీఓ పద్మజ్యోతి, తహసీల్దార్ సుగుణ పాల్గొన్నారు.

పాదగయను దర్శించిన తనికెళ్ల భరణి



పాదగయలో పూజలు చేస్తున్న తనికెళ్ల భరణి

పిఠాపురం: ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి శనివారం పిఠాపురంలో పాదగయ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకారు. ఆయన పాదగయ పుష్కరిణి, కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి, పురూహూతికా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ శ్రీనివాసరావు, ట్రస్టుబోర్డు చైర్మన్ ఆగంటి ప్రభాకరరావు ఆయనకు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలంటూ ధర్నా

ప్రత్తిపాడు: గాజా పట్టణంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ ప్రత్తిపాడులో లిబరేషన్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక లిబరేషన్ కార్యాలయం వద్ద ర్యాలీని పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు ప్రారంభించారు. మార్కెట్ మీదుగా అల్లూరి సీతారామరాజు జంక్షన్‌కు ర్యాలీ చేరుకుంది. అక్కడ ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు రేచుకట్ల సింహాచలం, మానుకొండ లచ్చబాబు, కె.జనార్ధన్, జక్కంపూడి రాజు, సామిరెడ్డి నారాయణమూర్తి, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

జగ్గంపేట: స్థానిక గ్రామ పునర్నిర్మాణ సంస్థ (వీఆర్‌ఓ) ఆధ్వర్యంలో యువకులు, మహిళలకు ఇచ్చిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. 15 మందికి కారు డ్రైవింగ్, 35 మంది మహిళలకు కుట్టు మెషీన్‌లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జగ్గంపేట వీఆర్‌ఓ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ ఇమ్మానియేల్, ఎంఈపీడీఏ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో జగ్గంపేట వీఆర్‌ఓ ప్రాజెక్టు ఆఫీసర్ శీల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కాకినాడ ఎంపీ వంగా గీత



యూజే పురంలో ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. మండలంలో యూజే పురంలో నూతనంగా నిర్మించిన ఆర్బీకే భవనాన్ని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్‌తో కలిసి శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించిందన్నారు. అర్హతే ప్రమాణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైదిక కమిటీ సభ్యులుగా కామేశ్వరశర్మ, పురుషోత్తం



ముప్పి పురుషోత్తం



నాగాభట్ల కామేశ్వరశర్మ

అన్నవరం: స్థానిక వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వైదిక కమిటీ సభ్యులుగా నాగాభట్ల కామేశ్వర శర్మ, ముప్పి పురుషోత్తం అవధానిలను నియమిస్తూ దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ అజాద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే వైదిక కమిటీలో దేవస్థానం వేద పండితులు నలుగురు, ప్రధాన అర్చకులు, ఇద్దరు వ్రతపురోహితులు సభ్యులుగా ఉన్నారు. నూతనంగా నియమితులైన కామేశ్వర శర్మ, పురుషోత్తంలను పలువురు దేవస్థానం పండితులు అభినందించారు.

సత్యదేవుని దర్శించిన ప్రెస్ అకాడమీ చైర్మన్



వేదపండితుల ఆశీస్సులు పొందుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు

అన్నవరం: రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం రత్నగిరిపై సత్యదేవుని దర్శించి పూజలు చేశారు. ఆలయం వద్ద ఆయనకు పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేసి స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించారు.

పంట పొలాల పరిశీలన

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని రాచపల్లిలో నీటి ఎద్దడి కారణంగా బీటలు వారిన పంట పొలాలను బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్ శనివారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు నీటి ఎద్దడి నెలకొందన్నారు. అధికారులు స్పందించి పొలాలకు నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్రి ధర్మరాజు, కొల్లా శ్రీనివాస్, దేవర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.